# 22. చైతన్యవంతుడైన వినియోగదారుడు అగుట

**ఈ శీర్షికను చదివి ఏమైనా అర్థం అవుతుందా? మన యొక్క అవసరాలను తీర్చుకోవడం కోసం మనం ఎన్నో వస్తువులను కనుగోలు చేస్తాము. కానీ కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉంటామా? కొన్నిసార్లు మనం నష్టపోతాం లేదా మనము మోసపోయామని మనకు అనిపిస్తుంది. ఇంకా విసిగిపోయామని లేదా వస్తువులు కొనుగోలు చేసే సమయంలో అజాగ్రత్త చూపించామని అర్థం అవుతుంది.**

**ఉద్దేశ్యం**

- వినియోగదారుడు అర్థమును తెలుసుకుంటాడు.
- వినియోగదారులకు ముందుకు రాబోయే సమస్యలను తెలుసుకొనుట
- ప్రామాణికమైన గుర్తుల గురించి అర్థం తెలుసుకుంటాము

**ఆక్టివిటి–1 : రండి చర్చిద్దాము :**

1. మీరు బజారులో ఏ వస్తువులు కొనుగోలు చేస్తారు?

2. ఇది మీకు తెలుసా? మీ ప్రాంతంలో ఉండే కిరాణా దుకాణాలలోకి వస్తువులు ఎక్కడి నుండి వస్తాయని?

3. వినియోగదారుడు అంటే ఎవరు?

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

ప్రతి వ్యక్తి వినియోగదారుడే. కరిష్మా తన ఇంటి కోసం కూరగాయలు కొనుగోలు చేస్తుంది. పనిమనిషి తన యొక్క సేవలను అందిస్తుంది. ఇల్లును శుభ్రపరచడం, బట్టలు ఉతకడం వీటన్నిటిని జీతం కోసం చేస్తుంది. కరెంటు లేదా నీళ్ళ బిల్లులు జమ చేస్తుంది. ఎన్నిసార్లు ఏదైనా వస్తువులు మన సేవల కోసం ఉపయోగిస్తాము. దీనిని వినియోగదారుడు అంటారు. వస్తువులను కొని మరియు ఇతరులు చేసే సేవలకు బదులుగా డబ్బు చెల్లించే వ్యక్తిని వినియోగదారుడు అంటారు.

**ఆక్టివిటి–2 :** విద్యార్థులను 6 సమూహాలుగా విభజించండి. వారు రోల్‌ప్లే ద్వారా గాని, నాటక రూపంలో గాని, చేయమనండి. వారికి ఈ విషయాలను చెప్పండి.

1. MRP కంటే ఎక్కువ మూల్యం తీసుకోవడం

2. టి.వి. కొనుగోలు చేసేసిన తర్వాత సేవలను పొందకపోవడం

3. మీరు పార్లేజి అనుకొని బిస్కెట్ కొనుగోలు చేస్తే అది వేరే కంపెనీది అయింది. లేబుల్ పార్లేజి లాగా ఉంది.

4. నీళ్ళు వేడి చేసే నిమజ్జన దండం కొనుగోలు చేస్తే దానితో కరెంట్ షాక్ తగులుతుంది.

5. టీపొడిలో కల్తీ చేశారు

6. పాలవాడు కొలిచే పాత్ర సరిగ్గా లేదు.

నోట్ : ఏదైనా ప్రాముఖ్యత విషయమును వారి ప్రదర్శనలో రాకపోతే మీకు కఠిన పదాలుగా అనిపిస్తే వాటిపై ఉపాధ్యాయుడు దానిపై చర్చించాలి.

**ఆక్టివిటి–3 :** విద్యార్థులను సమూహాలుగా చేసి ప్రతి సమూహానికి వేరు వేరుగా విషయాలను ఇవ్వండి. విద్యార్థులకు సమూహ చర్చ కోసం 5 ని॥లు, ప్రదర్శింపబడటానికి 10 ని॥లు సమయం ఇవ్వండి.

1. బిల్లులు ఇవ్వకూడదు

2. కల్తీ వస్తువులు

3. తక్కువ తూకము

4. ఎక్కువ ధర

5. నాసిరకం సామాన్లు ఇవ్వటం

**ఆక్టివిటి–4 :** శిక్షకుడు ఈ పట్టికను చదివి విద్యార్థులకు ప్రామాణికమైన గుర్తుల గురించి వివరించాలి. విద్యార్థుల ద్వారా వారి ఇంటిలో ఉన్న వస్తువులను చూసి, వాటిపై ఉన్న ప్రామాణిక గుర్తులు మరియు వాటి యొక్క పేర్లను రాసుకొని రమ్మని చెప్పండి.

**ఇది మీకు తెలుసా? :**

టి.వి.లో వచ్చే ప్రకటనలలో వస్తువుల యొక్క గుణాలను పెద్దగా వర్ణిస్తారు. ఒకవేళ మీరు ఏదైనా ప్రకటనలో ఇచ్చిన సమాచారము తప్పుగా అనిపిస్తే లేదా ఆ వస్తువులు వినియోగం చేసిన తర్వాత అవి మీకు విపరీతమైన అనుభవాలు ఎదురైతే వాటి గురించి మీరు ఆదర్శము గల ఒక వినియోగదారుడిగా హక్కుతో మీరు పిర్యాదును నమోదు చేయవచ్చు.

**కఠిన పదాలు :** వినియోగదారుడు, ప్రామాణికమైన, కల్తీ, సేవలు చెల్లింపు